epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 159 | సోమవారం | 18.11.2024

## జర్నలిస్టుల పేరుతో...

# అడ్డదారులు

### వసూళ్లు.. సెటిల్‌మెంట్లే వారి లక్ష్యం

- అధికారులను మచ్చిగ చేసుకుని అక్రమాలు
- వచ్చిన ముడుపుల్లో పంపకాలు
- టూర్లు, షికార్లు కొడుతూ జల్సాలు

జర్నలిస్టు అంటే ఒకప్పుడు సమాజానికి సేవ చేసే వాడు అని భావించే వారు.. కానీ.. ఇప్పుడు పరిస్థితి మారింది.. జర్నలిస్టు అంటే జనాన్ని దోచుకోవడమే అనే కొత్త అర్థాన్ని లిఖిస్తున్నారు కొందరు ప్రబుద్ధులు.. జర్నలిస్టు పేరుతో వీరు చేసే ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అక్షర జ్ఞానం లేకున్నా.. అన్నీ తామే అంటూ అధికారులను మభ్యపెట్టి అందిన కాడికి దోచుకోవడం దాచుకోవడమే వీరి పని.. జనగామ జిల్లాలో కొన్నేళ్లుగా వీరే రాజ్యమేలుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, పోలీస్ స్టేషన్, ఆర్డీవో, ఆర్టీఏ, సబ్ రిజిస్ట్రార్, ఎక్సైజ్ ఆఫీస్‌లలో వీరి హవా 'మూడు పూలు ఆరు కాయలు'గా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది.

- ఉప్పలంచి నరేందర్ / మన చౌరాస్తా

2లో




3లో

## సీఎం సభను సక్సెస్ చేయాలి

- ఇచ్చిన హామీలను నెరవేస్తున్నాం..
- జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

## పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- గ్రూప్ 3 పరీక్షలను పరిశీలించిన కలెక్టర్



4లో




# జర్నలిస్టుల పేరుతో... అడ్డదారులు

## వసూళ్లు.. సెటిల్‌మెంట్లే వారి లక్ష్యం

(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

**జర్నలిస్టు** అంటే ఒకప్పుడు సమాజానికి సేవ చేసే వాడు అని భావించే వారు.. కానీ.. ఇప్పుడు పరిస్థితి మారింది.. జర్నలిస్టు అంటే జనాన్ని దోచుకోవడమే అనే కొత్త అర్థాన్ని లిఖిస్తున్నారు కొందరు ప్రబుద్ధులు.. జర్నలిస్టు పేరుతో వీరు చేసే ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అక్షర జ్ఞానం లేకున్నా.. అన్నీ తామే అంటూ అధికారులను మభ్యపెట్టి అందిన కాడికి దోచుకోవడం దాచుకోవడమే వీరి పని.. జనగామ జిల్లాలో కొన్నేళ్లుగా వీరే రాజ్యమేలుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ , పోలీస్ స్టేషన్, ఆర్డీవో, ఆర్టీఏ, సబ్ రిజిస్ట్రార్ , ఎక్సైజ్ ఆఫీస్‌లలో వీరి హవా 'మూడు పూలు ఆరు కాయలు'గా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఘటనలు
మచ్చుకు కొన్ని..

### ప్రెస్ అంటే ఇబ్బంది ఉండదని..


జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ను కొందరు జర్నలిస్టులు తమ సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చుకుని ముందుకు సాగుతున్నారు. కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చేన అర్జీదారులు అవసరాలను తెలుసుకుని వారి పని ఏ అధికారి వద్ద జరుగుతుందో ముందే గుర్తించి బేరాలు కుదుర్చుకుంటున్నారు. 'సార్‌కు ఇంత.. మాకు ఇంతా..' అని ఆ పనులను చక్కబెడుతున్నారు. అధికారులు కూడా మధ్యవర్తల ద్వారా వస్తున్న సమస్యలనే పరిష్కరించేందుకు మక్కువ చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అధికారులు కొందరు జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్నట్లు సమాచారం. ఇలాగైతేనే తమకు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా భావించిన కొందరు జర్నలిస్టులు కలెక్టరేట్ ఓ ఉన్నతాధికారికి తామే ఏజెంట్లం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని కార్యాలయ సిబ్బంది కొందరు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

### వసూళ్లు.. టూర్లు.. షీకార్లు..

సెటిల్‌మెంట్ల పేరుతో వచ్చిన సొమ్ముతో ఇటు అధికారులు, అటు సదరు జర్నలిస్టులు టూర్లు.. షీకార్లు కొడుతూ మజా చేస్తున్నారు. ఇలా వచ్చిన ముడుపుల నుంచి ఇద్దరు పేరు మోసిన జర్నలిస్టులకు ఐ ఫోన్లు గిఫ్టులుగా అందుకున్నట్టు తెలిసింది. మరికొందరికి స్మార్ట్ వాచ్‌లు అందినట్టు సమాచారం. ఇక పది రోజు కింద జర్నలిస్టుల పేరుతో నలుగురు అరిచిత వ్యక్తులు జిల్లా కేంద్రంలో పలు వైన్స్‌లు, బార్లలో మద్యం బాటిళ్లు, డబ్బులు డిమాండ్ చేస్తూ వసూళ్లు చేసిన ఘటన కూడా చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. సదరు బార్లు, వైన్స్ యజమానులు ముక్కుముఖం తెలియని వ్యక్తులు జర్నలిస్టులమని చెప్పగానే ముడుపులు ఇవ్వడం కూడా గమనార్హం. విషయంపై ఇప్పటి వరకు జర్నలిస్టు సంఘాలకు ఫిర్యాదులు అందలేదు.

### ఖాకీలతో దోస్తానా..!

జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో కూడా సెటిల్‌మెంట్ల దందా జోరుగా సాగుతోంది. ఇందులో జర్నలిస్టుగా చెలామని అవుతున్న కొందరు ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. విలేకరిగా చెప్పుకు తిరుగుతున్న వీరు జనం కోసం కానీ.. సమాజం కోసం.. ఓ సమస్యపైన కానీ.. ఒక్క వార్త కథనం రాసిన దాఖలాలు కనిపించవు. కానీ అధికారులు కొత్తగా వచ్చిన వెంటనే వెళ్లి వారి ప్రస్నినం చేసుకునే పనిలోనే ఉంటారు. అలా పరిచయాలు పెంచుకుని తర్వాత తమ సెటిల్‌మెంట్ల పర్వానికి తెరలేపడం వీరికి వెన్నతో పెట్టిన విద్య.. భూతగాదాలు, యాక్సిడెంట్లు, ఇతర గొడవలతో ఏవరైనా ఉన్నట్టు తెలిస్తే చాలు.. జర్నలిస్టు ముసుగులో ఉన్న వీరు పీఎస్‌లో వాలిపోతారు. 'సార్ మనోడే.. నేను ఎంత చెబితే అంత..' అంటూ బాధితులను నమ్మించి అందిన కాడికి దోచుకొనే బ్యాచ్ ఒకటైతే.. 'సార్ వాడికి బాగానే ఉంది.. పిండుకోండి..' అంటూ అధికారులను రెచ్చగొట్టే బ్యాచ్ మరొకటి.. అలా వచ్చిన సొమ్ము నుంచి వాటాలు చేసుకోవడం వీరి వంతుగా నడుస్తోంది. ఇటీవల జనగామ డీసీపీ పరిధిలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం కేసులో పెద్ద డీల్ జరిగినట్టు తెలుస్తోంది. ఓ బడా కంపెనీకి చెందిన వాహనాన్ని బయటకు తెచ్చేందుకు ఓ జర్నలిస్టు తన సర్వశక్తులను ఒడ్డినట్టు సమాచారం. ఈ కేసులు పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్టు ప్రచారం



జరుగుతోంది. ఇక మరి కొందరు జర్నలిస్టులు నిత్యం ఖాకీలతో దోస్తానా చేస్తూ వారి ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు తన చెప్పు చేతల్లో ఉన్నట్టుగా ప్రచారం చేసుకోవడం రివాజుగా మారింది. ఇటీవల ఓ ఎస్సై కోసం అధికార పార్టీకి చెందిన కొందరు నేతలను కూడా కలిసి బేరాలు చేసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించిన డబ్బుల డీల్ అంతా ఆయనే చూసుకున్నాడనే ప్రచారం కూడా సాగుతోంది. కొన్ని రోజుల కింద ఓ స్టేషన్ నుంచి మరో స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అయినా.. అక్కడికి వెళ్లని మరో ఎస్సైకి ఆయన కోరుకున్న చోట పోస్టింగ్ ఇప్పించేందుకు సదరు జర్నలిస్టు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా పోలీసు శాఖలో ఏ పని కావాలన్న సదరు జర్నలిస్టు (అన్న)తోనే అవుతుందని అందులో పనిచేస్తున్న సిబ్బందే అధికారులకు సలహాలు ఇస్తుండడం గమనార్హం.

### మంట కలుస్తున్న విలువలు..

మీడియా రంగంలో పలు రకాల ఫ్లాట్ ఫామ్స్ ద్వారా కొత్త కొత్త పేపర్లు, సరి కొత్త న్యూస్ ఛానల్స్ డిజిటల్ మీడియా వంటివి రావడం తప్పుకాదు. కానీ 'జర్నలిస్ట్' పేరుతో కొందరు చేస్తున్న పనులతో జర్నలిజం మసకబారుతోంది. విలువలు కలిగిన జర్నలిజం ప్రస్తుతం ఈ సమాజంలో పెద్దగా లేదు. ఏ విధమైన అర్హతలు లేని ప్రతి వాడు జర్నలిజంలో రాష్ట్ర, జిల్లా స్థాయి హోదాలు చెప్పుకుంటూ ప్రభుత్వ సంస్థలు ముందు మనుగడ కొనసాగిస్తున్నారు. అధికారులకు ఐడీ కార్డ్స్, లోగోలు చూపి.. హోదాలు చెప్పి మీడియా ముసుగులో అక్రమ వ్యహారాలు కొనసాగిస్తున్నారు. సెటిల్ మెంట్లు, రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. జర్నలిజంలోకి వచ్చే ఇలాంటి స్క్రాప్‌ను ఏరి వేయకుంటే రాబోయే రోజుల్లో నిజమైన జర్నలిస్టుల ఉనికికే ప్రమాదం తప్పదని సీనియర్ జర్నలిస్టులు అంటున్నారు. ఇక జిల్లా ఉన్నతాధికారులు, పోలీసులు కూడా దందాలకు పాల్పడుతున్న కొందరు జర్నలిస్టుల పట్ల అప్రత్తంగా లేకుంటే 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న' చందంగా ఉంటుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

Local News




# సీఎం సభను సక్సెస్ చేయాలి

## డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 19న వరంగల్‌లో జరుగునున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను సక్సెస్ చేయాలని జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన స్థానిక డీసీసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెవరేస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటి వరకు 1.10 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారని వివరించారు. రూ.500 గ్యాస్ సిండర్, 25 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 2 లక్షల రైతు రుణమాఫీ కింద 18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని కొమ్మూరి వివరించారు. ప్రభుత్వం ఏర్పడక ముందుకు ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చారో అవి పూర్తి చేసుకుని రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నారు చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. 19న నిర్వహించే సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అశేషంగా తలరివచ్చిన విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నేతలు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ రాజమౌళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కిష్టస్వామి ,ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్ షరీఫ్, జమాల్ షరీఫ్,16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాళా మల్లారెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ మిద్దెపాక సిద్దులు, డీసీసీ సెక్రటరీ బృంగి భాస్కర్, జాయింట్ సెక్రటరీ గొలుసుల దుర్గేష్, ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, కందాడి సంజీవరెడ్డి, నోముల సోమయ్య, మిద్దపాక స్టాలిన్, భూష పర్వతాలు, అర్షద్ రహమాన్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి

**– డీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి**

**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పట్ల నిరంతరం పనిచేస్తూ, ఆదర్శ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి పని తీరువుందని, మరో మారు ఆయనను ఎమ్మెల్సీగా గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కోరారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరో మారు పోటీలో నిలిపామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆయన పనితీరు బాగుందని, మండలిలో అనేక అంశాల మీద మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారన్నారు. ,తనకు కేటాయించిన నియోజకవర్గ అభివృద్ధి నిధులను కూడా పూర్తిగా విద్యారంగ అభివృద్ధి కొరకు మాత్రమే ఖర్చు చేసిన రాష్ట్రంలో ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అని , నిజాయితీగా ఉంటూ,ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ ,విద్యారంగ సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల



జరిగిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కూడా ఎమ్మెల్సీ కృషి పలితమేనని తెలిపారు. అలాంటి వ్యక్తి ని మరో మారు మండలికి పంపించడం మనందరి కర్తవ్యమని అన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, చిక్కుడు శ్రీనివాస్, రవీందర్, మర్రెడ్డి, రాము, నీలకంఠం, సుర్జీత్, మోడల్ స్కూల్ బాధ్యులు శ్రీనివాస్, బాల మురళి, సోషల్ వెల్ఫేర్ బాధ్యులు సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం చేర్యాల మండల కార్యదర్శిగా అరుణ్ కుమార్



**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన నిరుద్యోగ వృత్తిదారుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ శనివారం సిపిఎం పార్టీ మండల 8వ మహాసభ జరిగింది. ఈ మహాసభ సిపిఎం పార్టీ చేర్యాల మండల కార్యదర్శిగా బండ కింది అరుణ్ కుమార్ ను ఎన్నుకుంది. మండల కమిటీ సభ్యులుగా కొంగరి వెంకట మావో, గొర్రె శ్రీనివాస్, నాగపురి కనుకయ్య, రేపాక కుమార్, స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, ఎండి కరీం, దొండకాయల సంపత్, మోకు ఇంద్రం, సూర్ణ తిరుపతి లను మొత్తం 13 మందితో కమిటీ ఎన్నికైందని బండ కింది అరుణ్ కుమార్ తెలిపారు. ఈ మహాసభ పలు తీర్మానాలను ఆమోదించిందని చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించి కోల్పోయిన చేర్యాల నియోజకవర్గం పునరుద్ధరించాలని, గ్రామాలలో కోతుల బెడదని నివారించాలని, మండలంలోని వివిధ గ్రామాలకు లింకుగా ఉన్న రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# చేర్యాల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నానిబాబు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అందే నానిబాబును జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరు ప్రతాపరెడ్డి నియమించారు. అందే నాని బాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలాపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీకి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మురవి, జిల్లా జనరల్ సెక్రెటరీ పుర్మ ఆగం రెడ్డి,దాసరి శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, కొమరవెల్లి మాజీ డైరెక్టర్ అంబాల శ్రీనివాస్ గౌడ్, శంకరాచారి, కొలుపుల యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ బైతి శ్రీనివాస్ మహేందర్ రెడ్డి, ఆకునూరు గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, పోరండ్ల వెంకటేశ్వర్, మెడిచేల్మి రాకేష్, కుస మహేష్, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డీఏపీ ధర పెంపును ఉపసంహరించుకోవాలి



**జనగామ, మన చౌరాస్తా :** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతుల నడ్డి విరుస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి దేశంలో వ్యవసాయ రంగాన్ని కోట్లాది మంది రైతులు వదిలేసి పట్టణ ప్రాంతాలకు వలస వస్తూ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ నయవంచన పాలన వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని, దేశాన్ని కుదేలు చేస్తుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం నేడు పెంచిన డీఏపీ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రస్తుతం బస్తా రూ.1350 ఉన్న ధర రూ. 1650కి పెంచడం సిగ్గుచేటన్నారు.



# పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**– జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కనక రాజును ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. మొదటి రోజు జరిగిన పరీక్షకి 5,446 మంది అభ్యర్థులకు గాను 3,107 మంది హాజరయ్యారు . కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపి రామ్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు, తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ ఉన్నారు.





# వైభవంగా పోతరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన

**దేవరుప్పలు, మన చౌరాస్తా :** దేవరుప్పల మండలం పెద్దమడుర్ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పోతరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన, హోమం, మహా అన్నదాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ దంపతులు విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి, హోమం నిర్వహించారు, ఆలయ నిర్మాణం, అభివృద్ధికి సహకరించిన శ్రీకాంత్ గౌడ్ గారిని గౌడ కులస్థులు , స్థానికులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గౌడ పెద్ద గుంటి పెద్ద మనుషులు గొడిశాల బిక్షపతి గౌడ్, మామిండ్ల రాములు గౌడ్ , చిన్న గుంటి పెద్ద మనుషులు పెదగోని శ్రీనివాస్ గౌడ్ , కారుపోతుల నారాయణ గౌడ్ , గ్రామ గౌడ కులస్థులు, గోపా జనగామ జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్,



కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్దే వెంకటమల్లయ్య గౌడ్, తీగల దయాకర్ గౌడ్ , బస్వ మల్లేష్ గౌడ్, కోతి ప్రవీణ్ గౌడ్, తీగల సత్యనారాయణ గౌడ్, పరిదుల భాస్కర్ గౌడ్, దేశగాని నాగరాజు గౌడ్, సోమన్న గౌడ్, తండా రమేష్ గౌడ్, వడ్లకోండ వినయ్ గౌడ్, చంద్రగిరి సంపత్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్టు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ.లక్ష మిగులుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపటి నుంచి కొత్త ఈవీ పాలసీ వస్తుందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవీ పాలసీ వివరాలను మంత్రి వెల్లడించారు. 'జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈవీ పాలసీ 2026 వరకు ఉంటుంది. టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్ పోర్టు బస్సులకు వందశాతం పన్ను మినహాయింపు. జంట నగరాల్లో ఈవీ బస్సులు తీసుకొస్తున్నాం. దిల్లీ మాదిరిగా హైదరాబాద్‌లో కాలుష్యం రాకుండా ఉండేందుకే ఈవీ పాలసీ తీసుకొచ్చాం. ప్రజలు విద్యుత్ వాహనాల కొనుగోలుపై దృష్టి పెట్టాలి' అని మంత్రి పొన్నం కోరారు.



# మరో ముందడుగు

### మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ జీవో విడుదల

మామునూరు, మన చౌరాస్తా : వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మరో ముందడుగు పడింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది.

మన చౌరాస్తా
17.11.2024 ఆదివారం

# ఆకట్టుకున్న
# మహావతార్

మన చౌరాస్తా, సినిమా :